MSME No. UAN-KR03E0018597


# జనం పవర్ జర్నలిస్ట్

NEWS

నిజం వైపు, జనం కోసం

సంపుటి: 01 సంచిక : 03 సీఈవో: తుడుం పద్మావతి ఎడిటర్ : తుడుం జితేందర్ పేజీలు : 04 మంగళవారం 18-08-2026









2

## భారీ కుట్ర భగ్నం

- స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే భారీ కుట్ర భగ్నం: అమిత్ షా
- ఐఎస్ఐ అండతో పనిచేస్తున్న షాజాద్ భట్టి ఉగ్ర నెట్‌వర్క్‌ను ధ్వంసం చేశామన్న అమిత్ షా
- స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే దాడుల కుట్రను భగ్నం చేశామన్న అమిత్ షా
- 14 రాష్ట్రాల్లో విస్తృతంగా ఆపరేషన్లు.. 200 మందికి పైగా అరెస్ట్

## తెలంగాణలో సర్ ముసాయిదా విడుదల..



2



# విద్య,వైద్యాన్ని ప్రాధాన్యతగా తీసుకున్నాం

- విద్య,వైద్యాన్ని ప్రాధాన్యతగా తీసుకున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి
- 2027 డిసెంబర్ లోపు ఉస్మానియా,మిగిలిన టిమ్స్ ఆస్పత్రులు పూర్తి చేస్తాం : సీఎం రేవంత్
- సనత్ నగర్ టిమ్స్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- కార్పోరేట్ ఆస్పత్రులకు తీసిపోని విధంగా ప్రభుత్వ ఆస్పత్రులను నిర్వహిస్తామని హామీ
- అన్ని ఆస్పత్రులు పూర్తయితే 10 వేల పడకలు అందుబాటులోకి వస్తాయని అంచనా

2

**జనం పవర్ జర్నలిస్ట్,హైదరాబాద్**

కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా ఉస్మానియా, టిమ్స్, వరంగల్ ఆస్పత్రులను తీర్చిదిద్ది పేదలకు వైద్యసేవలు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాపాలన వచ్చాక విద్య, వైద్యాన్ని ప్రాధాన్యతగా తీసుకున్నామని సీఎం తెలిపారు. విద్యలో అనేక నూతన విధానాలను తీసుకొచ్చామని వివరించారు. పేదల వైద్యాన్ని తమ బాధ్యతగా భావిస్తున్నామని స్పష్టం చేశారువిద్య, వైద్యంపై చేసే వ్యయాన్ని పెట్టుబడిగా భావిస్తున్నామన్నారు. ప్రపంచంలోనే ఎక్కువ ఉపాధి అవకాశాలు మన విద్యార్థులకు వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. సనత్‌నగర్‌లోని మర్రి చెన్నారెడ్డి టిమ్స్ ఆస్పత్రిని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు.

**2027 డిసెంబర్‌లోపు ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం**

ప్రైవేటు వైద్యం ఈ రోజుల్లో అత్యంత ఖరీదు వ్యవహారంగా మారిందని రేవంత్ రెడ్డి అన్నారు. తమ పాలనలో ఆరోగ్యశ్రీ కింద రూ.2,700 కోట్లు చెల్లించామని చెప్పారు. సీఎంఆర్ఎఫ్ కింద రూ.2,526 కోట్లు ఖర్చు పెట్టామన్న ఆయన, పేదల వైద్యం కోసం ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చాక వైద్యశాఖపై రూ.21 వేల కోట్లు ఖర్చుపెట్టామన్నారు. ఉస్మానియా ఆస్పత్రి కూలిపోయేలా ఉందని,



రేవంత్ ఇల్లు కూడా నిషేధిత 2

## జాబితాలో ఉంది

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు**

- జాబితా నుంచి సీఎం ఇంటిని తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపణ
- నిషేధిత ఆస్తుల జాబితాపై విచారణ జరిపి శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- సామాన్యుల పరిస్థితి ఏమిటన్న హరీశ్ రావు

విద్యార్థులు,పరిశ్రమలను కలిపే

## జాబ్ పోర్టల్..

**దేశంలోనే తొలిసారి: మంత్రి వివేక్**

2



ప్రజలను కార్యాలయాల చుట్టూ

## తిప్పొద్దు

- ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరిక
- 22ఏ భూములపై పొంగులేటి కీలక ఆదేశాలు
- ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పొద్దని సూచన
- 22ఏలో ఉందని దరఖాస్తు తిరస్కరించొద్దని ఆదేశం
- భూమి నిషేధిత జాబితాలోకి ఎలా వచ్చిందో పరిశీలన
- రికార్డులు పూర్తిగా తనిఖీ చేసి నిర్ణయం తీసుకోవాలని ఆదేశం

2



**జనం పవర్ జర్నలిస్ట్,హైదరాబాద్**

22ఏ నిషేధిత భూముల జాబితాలో ప్రైవేటు భూములు చేరుతున్న అంశంపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. 22ఏను అడ్డుపెట్టుకుని ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని స్పష్టం చేశారు. దరఖాస్తులను జాప్యం లేకుండా

వందేమాతరం చరిత్ర

## తెలుసుకోవాలి..

సోనియాపై బండి సంజయ్ ఫైర్

2



కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌లను

## నీరుగార్చే కుట్ర

- రేవంత్ ప్రభుత్వంపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజం
- కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌లను యథాతథంగా కొనసాగించాలన్న ప్రవీణ్ కుమార్
- కోర్టు నుంచి వ్యతిరేక తీర్పు వచ్చేలా రేవంత్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపాటు
- డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో అక్రమాలు జరిగాయని ఆరోపణ

2



**జనం పవర్ జర్నలిస్ట్,హైదరాబాద్**

తెలంగాణలో పేదల సంక్షేమానికి సంబంధించిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ పథకాలను యథాతథంగా కొనసాగించాలని, అలాగే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల

## విజయ్ ప్రభుత్వానికి ఊరట

**కర్ణాటకకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు..**


- తమకు రావలసిన నీటి వాటా అందడం లేదని తమిళనాడు ప్రభుత్వం పిటిషన్
- ప్రస్తుతం 12,000 క్యూసెక్కులకు పైగా నీటిని విడుదల చేస్తున్నామని తెలిపిన కర్ణాటక
- పరిస్థితిని సమీక్షిస్తామని పేర్కొన్న ధర్మాసనం
- కావేరి జలాల విడుదలలో సీడబ్ల్యూఎంఏ ఆదేశాలను పాటించాలన్న సుప్రీంకోర్టు
- తదుపరి విచారణ ఆగస్టు 24వ తేదీకి వాయిదా

2



## త్వరగా దర్యాప్తు ముగించాలి

**రామ మందిర విరాళాల కేసు**



- త్వరగా దర్యాప్తు ముగించాలని సిట్ కు సుప్రీంకోర్టు ఆదేశం
- అయోధ్య రామ మందిర విరాళాల చోరీ కేసు
- స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేయాలని ప్రత్యేక దర్యాప్తు బృందానికి సుప్రీంకోర్టు ఆదేశం

**జనం పవర్ జర్నలిస్ట్,డెస్క్**

అయోధ్య రామ మందిర విరాళాల చోరీ, దుర్వినియోగం కేసుపై సోమవారం సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. త్వరగా దర్యాప్తు పూర్తి చేసి, తార్కిక ముగింపునకు రావాలని ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)ను ఆదేశించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వి.మోహనలతో కూడిన త్రిసభ్య

2




డీఎస్సీ నియామకాల్లో

## డీవియేషన్ లేదు

**దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి: వైసీపీకి చంద్రబాబు సవాల్**

- మెగా డీఎస్సీ నియామకాల్లో అంతా పారదర్శకమేనన్న సీఎం చంద్రబాబు
- అసెంబ్లీలో సుదీర్ఘ ప్రసంగం డీఎస్సీపై వైసీపీది హిట్ అండ్ రన్ తరహా దుష్ప్రచారం అంటూ ఫైర్
- దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని ప్రతిపక్షానికి సవాల్
- 148 రోజుల్లో 15,941 ఉద్యోగాలను పారదర్శకంగా భర్తీ చేశామని వెల్లడి
- అసెంబ్లీకి రాకుండా బయట పబ్జీలు ఆడుకుంటున్నారని విమర్శ

2



**జనం పవర్ జర్నలిస్ట్,డెస్క్**

మెగా డీఎస్సీ నియామకాల్లో ఒక్క డీవియేషన్ కూడా జరగలేదని, ప్రతిభ ఆధారంగానే అత్యంత పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ అంశంపై వైసీపీ చేస్తున్నది కేవలం హిట్ అండ్ రన్ ఆరోపణలేనని, వారికి దమ్ము, ధైర్యం ఉంటే శాసనసభకు వచ్చి చర్చించాలని

## రేవంత్ ఇల్లు కూడా నిషేధిత జాబితాలో ఉంది

మొదటి పేజీ రువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం కూడా నిషేధిత ఆస్తుల జాబితాలో ఉందని, దానిని ఆ జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం తెరవెనుక ప్రయత్నాలు చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి, తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.సోమవారం హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి నివాసానికే ఈ పరిస్థితి ఎదురైతే, ఇక సామాన్య ప్రజల గతి ఏమిటి?" అని ప్రశ్నించారు. అసలు ఏ ప్రాతిపదికన ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చారో విచారణ జరపాలని, ఆ జాబితాలో ఉన్న ఆస్తులు పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని కోరారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం స్పష్టమైన కాలపరిమితిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. నిషేధిత జాబితాకు సంబంధించి సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసినప్పటికీ, ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాధానం రావడం లేదని ఆయన విమర్శించారు.

## విద్యార్థులు,పరిశ్రమలను కలిపే జాబ్ పోర్టల్..

మొదటి పేజీ రువాయి

మెదక్, ఆగస్టు 17: దేశంలోనే మొదటిసారిగా పరిశ్రమలను విద్యార్థులను జాబ్ పోర్టల్ కనెక్ట్ చేస్తుందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఈరోజు(సోమవారం) జిల్లాలోని మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లిలోని పారిశ్రామిక ప్రాంతంలో జాబ్ పోర్టల్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో వెయ్యి పరిశ్రమలు ఉన్నాయని.. స్కిల్డ్ మ్యాన్ పవర్ అవసరం ఉందని అన్నారు. జిల్లా యంత్రాంగం, పరిశ్రమల యజమానులు కలిసి చేస్తున్న మంచి ప్రయత్నం ఇది అని చెప్పుకొచ్చారు. ఈ ప్రాంతంలో, దేశంలో నిరుద్యోగం పెద్ద సమస్యగా మారిందన్నారు. టామ్ కామ్ సంస్థ ద్వారా విదేశాల్లో ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు.స్థానిక పరిశ్రమలకు కూడా ఉద్యోగులను, స్కిల్డ్ లేబర్‌ను అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్యార్థులు కేవలం సాఫ్ట్‌వేర్ పైనే దృష్టి సారించకుండా... ఇంకా చాలా రంగాల్లో కూడా మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. సింగరేణి ప్రాంతం మందమర్రిలో జర్మన్ నేర్పిస్తున్నామని.. వారిలో బీ2 లెవల్ వచ్చిందన్నారు. వారి కోసం రూ.25 లక్షల జీతం ఎదురుచూస్తోందని తెలిపారు. వీసా ఖర్చులను కూడా సగం వరకూ ప్రభుత్వమే భరిస్తోందని తెలిపారు. విదేశాలకు వెళ్తే ఎన్నో కుటుంబాలు బాగుపడతాయని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

## తెలంగాణలో సర్ ముసాయిదా విడుదల..

మొదటి పేజీ రువాయి

హైదరాబాద్: తెలంగాణలో రాష్ట్ర ఎన్నికల సంఘం సర్ ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. సర్ ప్రక్రియలో మొదటి భాగం పూర్తయిందని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 78.30 శాతం ఎన్యూమరేషన్ పత్రాలు అందినట్లు తెలిపారు. 2.73 శాతం మంది చనిపోయినవారిగా గుర్తించినట్లు సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. మరోవైపు సుమారు 60 లక్షల మంది అనామలీస్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.అలాగే 32 లక్షల మంది ఓటర్లు మ్యాపింగ్ చేసుకోలేదని గుర్తించారు. ఈ నేపథ్యంలో సుమారు 92 లక్షల మందికి నోటీసులు జారీ చేయనున్నట్లు సుదర్శన్‌రెడ్డి తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు సంబంధిత పత్రాలను సమర్పించి తమ వివరాలను నిర్ధారించుకోవాలని సూచించారు. నోటీసులు అందుకున్న వారు వీలైనంత త్వరగా స్పందించాలని కోరారు. ఏ కారణంతో నోటీసు జారీ చేశామో స్పష్టంగా తెలియజేస్తామని సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఓటు తొలగింపుపై అభ్యంతరాలు ఉన్నవారు తమ అభ్యంతరాలను సమర్పించవచ్చని పేర్కొన్నారు.

**సర్ జాబితా ముసాయిదా కోసం ఇక్కడ క్లిక్ చేయండి..**

ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు అభ్యంతరాలు, సంబంధిత దరఖాస్తులను పరిశీలించనున్నట్లు సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. పరిశీలన ప్రక్రియ పూర్తయిన అనంతరం అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు తెలిపారు. సర్ ప్రక్రియను పూర్తి చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా 2 వేల మందికి పైగాఅధికారులు పాల్గొంటారని సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు.

## విద్య,వైద్యాన్ని ప్రాధాన్యతగా తీసుకున్నాం

మొదటి పేజీ రువాయి

పదేళ్లు అధికారంలో ఉన్న వారికి ఉస్మానియా ఆస్పత్రి కడదామనే ఆలోచన రాలేదన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం టిమ్స్ ఆస్పత్రులకు టెంకాయ కొట్టిందని, నిర్మాణాన్ని మాత్రం మర్చిపోయిందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. టిమ్స్ ఆస్పత్రులు పూర్తయితే పేదల వైద్యానికి 10 వేల పడకలు అందుబాటులోకి వస్తాయన్నారు. 2027 డిసెంబర్? 9లోపు ఉస్మానియా, మిగిలిన టిమ్స్ ఆస్పత్రులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కార్పొరేట్ ఆస్పత్రులకు తీసిపోని విధంగా ప్రభుత్వ ఆస్పత్రులను నిర్వహిస్తామన్న రేవంత్ రెడ్డి, టిమ్స్‌కు వచ్చే రోగులకు ఆహారం, ఇతర వసతులు కల్పిస్తున్నామన్నారు. రోగులతో పాటు వచ్చే బంధువులకు ఆహారం, వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు.బీఆర్ఎస్ నేతలు పగటి వేషగాళ్లలా తయారయ్యారు

బీఆర్ఎస్ నేతలు పగటి వేషగాళ్ల మాదిరిగా తయారై హడావుడి చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తాము టిమ్స్ ఆస్పత్రిని ప్రారంభిస్తామనేలోపే ఇక్కడికి వచ్చి హడావుడి చేస్తున్నారన్నారు. ఇక్కడికి వచ్చి టిమ్స్‌ను పరిశీలించి ఇది వాళ్లే కట్టామంటున్నారన్నారు. ఈ సందర్భంగా సనత్ నగర్ ఎమ్మెల్యే తీరుపై సీఎం ఛలోక్తులు విసిరారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో సర్జరీలు చేసే డాక్టర్లకు ఇన్సెంటివ్స్ ఇస్తామన్నారు. పేదలకు విశ్వాసం కలిగిసస్తే మన జన్మసార్థకం అయినట్లేనన్నారు. విద్యార్థులకు ఉచిత విద్య, సాంకేతిక నైపుణ్యం అందిస్తే వాళ్లే బతుకుతారు. ఎవరూ ఇష్టంతో సంక్షేమ పథకాలు తీసుకోరు, కష్టం వస్తేనే తీసుకుంటారన్నారు. ప్రజలు వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడేలా విధానాలు అమలు చేస్తే సంక్షేమ పథకాలు కోరుకోరన్నారు.

## నీరుగార్చే కుట్ర

మొదటి పేజీ రువాయి

కేటాయింపులో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి అర్హులైన పేదలకు ఇళ్లను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భరత్ కుమార్ ఆధ్వర్యంలో నల్లగొండ కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన భారీ ధర్నాలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ పథకాలపై కోర్టులో విచారణ జరుగుతున్న విషయం తెలిసి కూడా, కావాలనే ప్రభుత్వం తరఫున సరైన వాదనలు వినిపించకుండా కోర్టు నుంచి వ్యతిరేక తీర్పు వచ్చేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ ఉన్నప్పటికీ, ఈ సంక్షేమ పథకాలను నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతుండటం విచారకరమన్నారు.అలాగే నల్గొండ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో పెద్ద ఎత్తున డబ్బులు తీసుకుని అనర్హులకు ఇచ్చారని, దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు వెళుతున్న బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ కొంత ఉద్రిక్తత నెలకొంది. జాయింట్ కలెక్టర్ మెమోరాండం స్వీకరించేందుకు రాగా బీఆర్ఎస్ నాయకులు ఇచ్చేందుకు నిరాకరించారు. చివరకు గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్‌ను కలవడానికి పోలీసులు అనుమతించడంతో, నాయకులు కలెక్టర్‌ను నేరుగా కలిసి తమ వినతిపత్రాన్ని అందజేశారు.

## ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పొద్దు

మొదటి పేజీ రువాయి

పరిష్కరించాలని ఆదేశించారు.22ఏ జాబితాలో భూమి ఉందనే కారణంతోనే దరఖాస్తును తిరస్కరించవద్దని మంత్రి సూచించారు. అసలు ఆ భూమి నిషేధిత జాబితాలోకి ఎలా వచ్చిందో పరిశీలించాలని చెప్పారు. సంబంధిత రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిజమైన భూ హక్కుదారులకు న్యాయం చేస్తూనే ప్రభుత్వ భూములను కాపాడాలని సూచించారు.నిషేధిత భూముల అంశంపై రాష్ట్ర సచివాలయంలో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, సబ్ రిజిస్ట్రార్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. ప్రజల నుంచి వస్తున్న దరఖాస్తులు, ఫిర్యాదులపై అధికారులను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు.భూ సమస్యలపై ప్రజలు నేరుగా ఫిర్యాదు చేసేందుకు త్వరలో టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. 22ఏ భూముల విషయంలో నిబంధనల పేరుతో ప్రజలకు అనవసర ఇబ్బందులు కలిగించకుండా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు.

## డీఎస్సీ నియామకాల్లో డీవియేషన్ లేదు..

మొదటి పేజీ రువాయి

ఆయన సవాల్ విసిరారు. ఒడిశా కూలీలతో, 90 ఏళ్ల జగన్ జెన్ జీ వృద్ధులతో ఫేక్ ప్రదర్శనలు చేయిస్తూ డీఎస్సీపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇవాళ శాసనసభలో మెగా డీఎస్సీ నియామకాలపై జరిగిన చర్చలో సీఎం సుదీర్ఘంగా మాట్లాడారు.

**విద్యాభివృద్ధికి టీడీపీ కట్టుబడి ఉంది**

విద్యార్థులకు మంచి విద్య, నైపుణ్యాలు అందిస్తే వారే అత్యుత్తమ మానవ వనరులుగా తయారవుతారని తమ ప్రభుత్వం విశ్వసిస్తుందని చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ హయాంలో రెసిడెన్షియల్ పాఠశాలలు, మహిళా యూనివర్సిటీ ఏర్పాటుతో విద్యా సంస్కరణలకు శ్రీకారం చుట్టామని గుర్తుచేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతి కిలోమీటరుకు ఓ ప్రాథమిక పాఠశాల, మండలానికి ఓ జూనియర్ కాలేజీ, జిల్లాకు ఓ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశామని తెలిపారు. 2019–24 మధ్య ఐదేళ్లలో ఒక్క ఉపాధ్యాయ పోస్టును కూడా భర్తీ చేయని పాలకులు, విద్యారంగంపై డబ్బాలు కొట్టుకున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటివరకు 14 డీఎస్సీలు జరిగితే, వాటిలో 11 డీఎస్సీలను టీడీపీ, ఎన్డీయే ప్రభుత్వాల హయాంలోనే నిర్వహించి, అవినీతికి ఆస్కారం లేకుండా నియామకాలు చేపట్టామని వివరించారు.

**148 రోజుల్లోనే పారదర్శకంగా నియామకాలు**

గత పాలకులు ఐదేళ్లలో చేయలేని పనిని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకంతో చేసి చూపించామని చంద్రబాబు అన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉద్యోగాలను కేవలం 148 రోజుల్లోనే పారదర్శకంగా భర్తీ చేశామని వివరించారు. టెట్, డీఎస్సీ నోటిఫికేషన్ల నుంచి హారిజాంటల్, వర్టికల్ రిజర్వేషన్ల ప్రక్రియ వరకు అన్నీ కట్టుదిట్టంగా చేపట్టామన్నారు.13 సబ్జెక్టులకు 42 వేల ప్రశ్నలను ఎంపిక చేసి, 154 కేంద్రాల్లో కంప్యూటర్ ఆధారిత (సీబీటీ) విధానంలో పరీక్షలు నిర్వహించి, ఫలితాలను కూడా పారదర్శకంగా విడుదల చేశామని తెలిపారు. మెరిట్ కమ్ రోస్టర్ విధానంలోనే పూర్తి ప్రతిభ ప్రకారం 15,941 మందిని ఎంపిక చేశామని, నియామక ప్రక్రియ వివరాలన్నీ ఆన్‌లైన్‌లో ఉన్నాయని, ఇంతకంటే పారదర్శకత ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. ఫిర్యాదుల పరిష్కారానికి జోనల్, రాష్ట్రస్థాయి కమిటీలతో పాటు అప్పీలేట్ అథారిటీని కూడా ఏర్పాటు చేశామన్నారు.

**వైసీపీవి ఫేక్ ఆందోళనలు, కుట్రలు**

డీఎస్సీపై వైసీపీ నిరాధార ఆరోపణలు చేస్తోందని సీఎం ధ్వజమెత్తారు. "గొడ్డలి పార్టీ నేతలు ఒడిశా కూలీలతో, 90 ఏళ్ల జగన్ జెన్‌జీ వ్యక్తులతో ఫేక్ ధర్నాలు చేయిస్తున్నారు. ప్రభుత్వంలో పనిచేసి రిటైరైన ఓ ఐఏఎస్ అధికారి, ఓ మాజీ మంత్రి ఇష్టానుసారం మాట్లాడుతున్నారు" అని విమర్శించారు. వైసీపీ ఆరోపణలను సహించలేకే డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన టీచర్లే స్వయంగా రోడ్లపైకి వస్తున్నారని, మొన్న కర్నూలులో, నిన్న విజయవాడలో భారీగా ఆందోళనలు చేశారని గుర్తుచేశారు. "పిల్లలకు పాఠాలు చెబుతాం.. మా ప్రతిభను కించపరిస్తే గుణపాఠం కూడా చెబుతాం" అని వారు నినదించిన విషయాన్ని చంద్రబాబు సభ దృష్టికి తెచ్చారు.

తమ ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీ అని, కుట్రలు చేసే పార్టీలకు కాదని చంద్రబాబు తేల్చిచెప్పారు. "ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి. అడ్డంగా దొరికిపోతామనే భయంతో వారు సభకు రావడం లేదు. సిగ్గులేని ఆ పార్టీ సభ్యులు అసెంబ్లీకి రాకుండా బయట పబ్జీలు ఆడుకుంటున్నారు. రెండున్నరేళ్లుగా సభకు రాకుండానే జీతాలు, ప్రివిలేజెస్ తీసుకుంటున్నారు. నా జీవితంలో ఇలాంటి పార్టీని చూడలేదు" అని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తనకు ప్రజల పట్ల పూర్తి బాధ్యత ఉందని, రాష్ట్రంలో ఎలాంటి కుట్రలు పనిచేయవని, ఉపాధ్యాయ నియామకాలు అత్యంత జవాబుదారీతనంతో జరిగాయని సీఎం పునరుద్ఘాటించారు.

## భారీ కుట్ర భగ్నం

మొదటి పేజీ రువాయి

పాకిస్థాన్ ఐఎస్ఐ మద్దతుతో కార్యకలాపాలు సాగిస్తున్న 'షాజాద్ భట్టి నెట్‌వర్క్' అనే ఉగ్రవాద ముఠాను పూర్తిగా నిర్మూలించినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే దేశంలో విధ్వంసక దాడులు చేసేందుకు పన్నిన భారీ కుట్రను భద్రతా బలగాలు భగ్నం చేశాయని, ఈ క్రమంలో 14 రాష్ట్రాల్లో 200 మందికి పైగా నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆయన వెల్లడించారు.ఈ మేరకు అమిత్ షా సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వివరాలను వెల్లడించారు. భద్రతా బలగాలు సమన్వయంతో చేపట్టిన ఆపరేషన్ల ద్వారా ఈ నెట్‌వర్క్‌ను ఛిన్నాభిన్నం చేసినట్లు పేర్కొన్నారు. ఉగ్రవాదంపై నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న జీరో టాలరెన్స్ విధానానికి ఈ విజయమే నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు.కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, ఆగస్టు 12వ తేదీన దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ ఆపరేషన్?లలో మొత్తం 253 మందిని అదుపులోకి తీసుకోగా, 200 మందికి పైగా నిందితులను అధికారికంగా అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు 80కి పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో 62 మంది, హర్యానాలో 52, ఢిల్లీలో 51, పంజాబ్‌లో 44 మందిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి ఐఈడీలు, పాకిస్థాన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ముద్రలు కలిగిన గ్రెనేడ్లు, పిస్టళ్లు, మందుగుండు సామాగ్రితో పాటు గూఢచర్యం కోసం వినియోగించే రహస్య కెమెరాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.షాజాద్ భట్టి నెట్‌వర్క్, ప్రధానంగా గ్రెనేడ్, ఐఈడీలు, పెట్రోల్ బాంబు దాడులతో పాటు లక్షిత హత్యలకు కుట్ర పన్నుతున్నట్లు అధికారులు వివరించారు. పోలీసు స్టేషన్లు, రక్షణ సంస్థలు, మతపరమైన ప్రదేశాలపై నిఘా ఉంచేందుకు ఈ ముఠా స్థానికులకు భారీగా నగదు చెల్లించిందని ప్రాథమిక విచారణలో వెల్లడైంది.

## త్వరగా దర్యాప్తు ముగించాలి

మొదటి పేజీ రువాయి

ధర్మాసనం సోమవారం ఈ కేసు విచారణ చేసింది. ఈ కేసు దర్యాప్తులో సాధించిన పురోగతిపై స్టేటస్ రిపోర్టును రెండు వారాల్లోగా సీల్డ్ కవర్‌లో పెట్టి దాఖలు చేయాలని స్పష్టం చేసింది. దర్యాప్తులో పారదర్శకత కోసం వివిధ పక్షాలు (లిటిగెంట్స్) ఇచ్చే సహేతుకమైన సూచనలను కూడా పరిశీలించాలని ఆదేశించింది. సిట్ నివేదికను పరిశీలించిన తర్వాత భక్తులు ఇచ్చే విరాళాల నిర్వహణలో సంస్కరణలు తీసుకురావడానికి అవసరమైన మార్గదర్శకాలు జారీ చేస్తామని సుప్రీంకోర్టు పేర్కొంది.

## విజయ్ ప్రభుత్వానికి ఊరట

మొదటి పేజీ రువాయి

కావేరి నదీ జలాలను తమిళనాడుకు విడుదల చేసే అంశంలో కావేరి నీటి నిర్వహణ ప్రాధికార సంస్థ (సీడబ్ల్యూఎంఏ) జారీ చేసిన ఆదేశాలను కచ్చితంగా పాటించాలని కర్ణాటక ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు సోమవారం ఆదేశించింది. ఈ వివాదంపై తదుపరి విచారణను ఆగస్టు 24వ తేదీకి వాయిదా వేసింది.తమకు కేటాయించిన నీటి వాటాను కర్ణాటక సక్రమంగా విడుదల చేయడం లేదని ఆరోపిస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కర్ణాటక రిజర్వాయర్లలో తగినంత నీరు ఉన్నప్పటికీ, సీడబ్ల్యూఎంఏ ఆదేశాలను ఆ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని తమిళనాడు తరఫు న్యాయవాదులు ధర్మాసనం ముందు వాదనలు వినిపించారు.ఈ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. తాము ఇప్పటికే నీటి విడుదలను పెంచామని, సోమవారం ఉదయం నాటికి 12,000 క్యూసెక్కులకు పైగా నీటిని విడుదల చేస్తున్నామని కర్ణాటక ప్రభుత్వం కోర్టుకు వెల్లడించింది. రాష్ట్రంలో కరవు పరిస్థితులు నెలకొన్నప్పటికీ, గణనీయమైన స్థాయిలో నీటిని వదులుతున్నట్లు వివరించింది.ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, కర్ణాటక ప్రభుత్వం నీటి సరఫరాను పూర్తిగా నిలిపివేయలేదని అభిప్రాయపడింది. ఈ పరిస్థితులను తాము నిశితంగా పర్యవేక్షిస్తామని పేర్కొంటూ, నీటి విడుదలకు సంబంధించిన తాజా నివేదికను సమర్పించాలని ఆదేశించింది. ఈలోగా సీడబ్ల్యూఎంఏ ఆదేశాలను కచ్చితంగా అనుసరించాలని కర్ణాటకకు స్పష్టం చేస్తూ విచారణను వాయిదా వేసింది. కావేరి ట్రైబ్యునల్ అవార్డు, సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం ఇరు రాష్ట్రాల మధ్య జలాల పంపిణీని సీడబ్ల్యూఎంఏ పర్యవేక్షిస్తోంది.

## వందేమాతరం చరిత్ర తెలుసుకోవాలి..

మొదటి పేజీ రువాయి

హైదరాబాద్, ఆగస్టు 17: వందేమాతరం గీతాన్ని అవమానించారంటూ కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గేపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే వందేమాతరం చరిత్రను తెలుసుకోవాలని సూచించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజల్లో స్ఫూర్తిని నింపిన గీతం వందేమాతరమని, ఈ గీతాన్ని విని అప్పట్లో బ్రిటీష్ వారు భయపడ్డారని పేర్కొన్నారు. ఇప్పుడు వందేమాతరం పూర్తి గీతాన్ని చూసి కాంగ్రెస్ వణుకుతోందని విమర్శించారు. దేశం మారితే సరిపోదని.. దేశ విలువలు, సంస్కృతి, వేల ఏళ్ల చరిత్ర గురించి కూడా తెలుసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ.. అది ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాదని, ఇటలీ నేషనల్ కాంగ్రెస్ అంటూ విమర్శించారు. వందేమాతరాన్ని కాంగ్రెస్ అవమానించడంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలను దేశం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.నీట్ వ్యవహారంలో దోషులను అరెస్ట్ చేసి విచారణ జరిపారని, మళ్లీ పరీక్ష నిర్వహించి ఫలితాలను కూడా వెల్లడించారని బండి సంజయ్ తెలిపారు. విద్యార్థుల్లో విపక్షాలు విషబీజాలు నాటుతున్నాయని ఆరోపించారు. విపక్షాల మాటల్లోని అంతరార్థాన్ని యువత అర్థం చేసుకోవాలని, వాస్తవాలను గ్రహించకపోతే మోసపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఎప్పటికీ ఒక్కటి కావని స్పష్టం చేసిన ఆయన.. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేనని ఆరోపించారు. గతంలో రెండు పార్టీలు కలిసి పోటీ చేసి అధికారం పంచుకున్నాయని, ఇప్పుడు కూడా లోపాయికారీ ఒప్పందం కొనసాగుతోందని విమర్శించారు. అందుకే బీఆర్ఎస్ అవినీతి కేసులు ముందుకు సాగడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అడ్రస్ లేకుండా పోయాయని, తెలంగాణలో బీజేపీ సింగిల్‌గా పోటీ చేసి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అప్పులు తీరాలన్నా, రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్నా బీజేపీ అధికారంలోకి రావాల్సిందేనని ఆయన పేర్కొన్నారు.




### జైపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో

# ప్రజావాణి నిర్వహణ

**జనం పవర్ జర్నలిస్ట్: చెన్నూర్ ఆర్సి రేగుంట వెంకటేష్,ఆగస్టు 17**

మంచిర్యాల్ జిల్లా జైపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం, ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం రెండు ఫిర్యాదులు అందగా, వాటిలో పంచాయతీరాజ్ శాఖకు ఒకటి, విద్యుత్ శాఖకు ఒకటి చొప్పున ఫిర్యాదులు వచ్చాయి. సంబంధిత శాఖల అధికారులు ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీపతి బాపు రావు మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజావాణిలో సమర్పించి పరిష్కారం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీపతి బాపు రావు , గౌరవ తహసీల్దార్ వనజా రెడ్డి పాటు మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### బాధితుల సమస్యలను

# త్వరితగతిన పరిష్కరించాలి


**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**జనం పవర్ జర్నలిస్టు, వేల్పుల నగేష్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఆగస్ట్ 17,**

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలు, ఫిర్యాదులను పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఫిర్యాదులను స్వయంగా పరిశీలించిన పోలీస్ కమిషనర్,సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలపై పారదర్శకంగా విచారణ జరిపి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతగా పరిగణించి,నిర్ణీత సమయంలో పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, శాంతిభద్రతలను పరిరక్షించడంతో పాటు ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ నిరంతరం కృషి చేస్తోందని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# 60 రోజుల ఉచిత శిక్షణ




**జనం పవర్ జర్నలిస్ట్, చెన్నూర్ ఆర్సి, రేగుంట వెంకటేష్, ఆగస్టు 17**

మంచిర్యాల్ జిల్లాచెన్నూరు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంతో 60 రోజుల ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు--భూగర్భ శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ప్రచార పోస్టర్‌లో పేర్కొన్నారు. యువతకు ఉద్యోగ సాధనలో ఉపయోగపడే విధంగా శిక్షణ అందించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. యువత నైపుణ్యాలను పెంపొందించేందుకు శిక్షణ కేంద్రాల ఏర్పాటు ప్రభుత్వ ప్రాధాన్యతల్లో ఒకటిగా మంత్రి వివేక్ గతంలో పేర్కొన్నారు. ఈ ఉచిత శిక్షణలో పాల్గొనే అభ్యర్థులు 19-08-2026, బుధవారం ఉదయం 10 గంటలకు పోస్టర్‌లో సూచించిన కేంద్రానికి హాజరుకావాలని నిర్వాహకులు కోరారు. ముఖ్యంగా చెన్నూరు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. యువతకు అవసరమైన నైపుణ్యాలను అందించి ఉపాధి అవకాశాలకు మార్గం సుగమం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. అర్హత, శిక్షణ వివరాలు మరియు ఇతర సమాచారం కోసం సంబంధిత నిర్వాహకులను సంప్రదించాలని సూచించారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి పూజలు

- ఆధ్యాత్మిక వాతావరణంలో సాగిన వేడుకలు
- ప్రత్యేక పూజలు నిర్వహించిన పవార్ రవీందర్

**అదిలాబాద్, జనం పవర్ జర్నలిస్ట్, ఆగస్టు 17:**

ఆదిలాబాద్ పట్టణంలోని సంజయ్‌నగర్ కాలనీ వద్ద సోమవారం నాగుల పంచమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నాగదేవతకు ప్రత్యేక పూజలు చేశారు. పాలు, పూలు, పసుపు, కుంకుమతో నాగదేవతకు అభిషేకం నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. వేడుకల్లో ప్రభుత్వ రిమ్స్ ఆసుపత్రి ఐటీడీఏ హెల్ప్‌డెస్క్ లైజనింగ్ అధికారి పవార్ రవీందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగుల పంచమి పర్వదినం ప్రజల్లో భక్తి, ఆధ్యాత్మికతతో పాటు ప్రకృతి, జీవజాలం పట్ల గౌరవాన్ని పెంపొందిస్తుందని అన్నారు. కాలనీ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నాగదేవతను ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల రాకతో సంజయ్‌నగర్ కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది.



# జన్నారంలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు




**జన్నారం జనం పవర్ జర్నలిస్ట్ ఆగస్టు 17**

జన్నారం మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో నాగుల పంచమి వేడుకలు సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పవిత్ర శ్రావణ మాసంలో వచ్చిన నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచే భక్తులు పుట్టల వద్దకు, శివాలయాలకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు, యువతులు, చిన్నారులు, కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజా సామగ్రితో ఆలయాలు, పుట్టల వద్దకు చేరుకుని నాగదేవతను భక్తిశ్రద్ధలతో కొలిచారు.

**పుట్టల వద్ద ప్రత్యేక పూజలు**

నాగుల పంచమి సందర్భంగా జన్నారం మండలంలోని పలు ప్రాంతాల్లోని పుట్టలను భక్తులు ప్రత్యేకంగా అలంకరించారు. పుట్టల వద్ద శివలింగానికి, నాగదేవత ప్రతిమలకు పసుపు, కుంకుమలు సమర్పించి పూలతో అలంకరించారు. అనంతరం పాలు, నైవేద్యాలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. నాగదేవతను, పరమేశ్వరుడిని భక్తిశ్రద్ధలతో ప్రార్థిస్తూ తమ కుటుంబాలకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, క్షేమం, శాంతి సమృద్ధులు ప్రసాదించాలని వేడుకున్నారు.

**మహిళల ప్రత్యేక పూజలు**

నాగుల పంచమి సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పలువురు మహిళలు ఉపవాసాలు ఉండి పుట్టల వద్ద దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు, కుంకుమ, పూలు, పండ్లు తదితర పూజా సామగ్రిని సమర్పించి నాగదేవతకు మొక్కులు చెల్లించుకున్నారు. పూజల అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహించడంతో పుట్టల పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

**నాగదేవతను దర్శించుకున్న మగ్గిడి తిరుపతి**

నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదిత్య పిల్లల హాస్పిటల్ చైర్మన్ మగ్గిడి తిరుపతి జన్నారంలోని ప్రముఖ పుట్టను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పుట్ట వద్ద నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు, కుంకుమ, పూలు సమర్పించి పాలు, నైవేద్యాలు సమర్పించారు. భక్తిశ్రద్ధలతో నాగదేవతను పూజించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మగ్గిడి తిరుపతి మాట్లాడుతూ నాగుల పంచమి పర్వదినం ప్రజల్లో భక్తి, ఆధ్యాత్మిక భావనలను పెంపొందించే పవిత్రమైన రోజుగా పేర్కొన్నారు. ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని నాగదేవతను ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం పూజా కార్యక్రమాలకు హాజరైన భక్తులతో ఆయన ముచ్చటించారు.

**భక్తులతో సందడిగా మారిన పుట్టల పరిసరాలు**

మండలంలోని పలు పుట్టలు, శివాలయాలకు ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల రాక కొనసాగింది. కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. పుట్టల వద్ద భక్తుల సందడి నెలకొనడంతో ఆయా ప్రాంతాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. భక్తులు భక్తిభావంతో పూజలు నిర్వహిస్తూ నాగదేవతను దర్శించుకోవడంతో జన్నారం మండలంలో నాగుల పంచమి వేడుకలు వైభవంగా సాగాయి.

### 2026-27 విద్యా సంవత్సరానికి

# గురుకుల పాఠశాలల ఖాళీల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల జనం పవర్ జర్నలిస్ట్:-( స్టాఫ్ రిపోర్టర్ గుడికందుల రాంబాబు) ఆగస్టు 17**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ,మంచిర్యాల జిల్లా, పరిధిలో నిర్వహిస్తున్న 9 గురుకుల పాఠశాలలలో 2026-27 విద్యా సంవత్సరానికి 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఏర్పడే ఖాళీలను భర్తీ చేసేందుకు స్పాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్,సెలక్షన్స్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 5 బాలుర గురుకుల పాఠశాలలు, 4 బాలికల గురుకుల పాఠశాలలలో ఈ నెల 20వ తేదీ నాటికి వివిధ కమ్యూనిటీ,క్యాస్ట్ కేటగిరీలలో అందుబాటులో ఉండే ఖాళీల ఆధారంగా అదే రోజు స్పాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. VTG CET/BLV CET-2026 ప్రవేశ పరీక్షకు హాజరైన బాలబాలికలు మాత్రమే ఈ స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని, ఆర్ఫన్, సెమీ-ఆర్ఫన్ బాలబాలికలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన బాలబాలికలు ఈ నెల 20వ తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల లోపు నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో స్వయంగా హాజరై దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల తర్వాత మెరిట్ జాబితా రూపొందించబడుతుందని, అనంతరం జిల్లాలోని 9 గురుకుల పాఠశాలలలోని 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు వివిధ కమ్యూనిటీ,క్యాస్ట్ కేటగిరీలలో అందుబాటులో ఉన్న ఖాళీలను నిబంధనల ప్రకారం భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. కమ్యూనిటీకి చెందిన ఆర్ఫన్, సెమీ-ఆర్ఫన్ విద్యార్థులకు ప్రాధాన్యత కల్పించిన అనంతరం, మిగిలిన ఖాళీలను VTG CET/BLV CET-2026 ర్యాంక్ కార్డులోని మెరిట్ క్రమం ఆధారంగా భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు VTG CET/BLV CET-2026 ర్యాంక్ కార్డు, కులం,కమ్యూనిటీ సర్టిఫికెట్, బోనఫైడ్ సర్టిఫికెట్, ఆర్ఫన్, సెమీ-ఆర్ఫన్ కు సంబంధించిన ధ్రువపత్రాలు, ఇతర సంబంధిత ధ్రువపత్రాలు జత చేయాలని తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన బాలబాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



### కల్యాణలక్ష్మి-షాదీ ముబారక్

# పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి

**జనం పవర్ జర్నలిస్ట్,జైపూర్, చెన్నూర్ ఆర్సి రేగుంట వెంకటేష్ ఆగస్టు 17**

మంచిర్యాల జిల్లాజైపూర్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, చెన్నూరు మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ సూచనలతో కల్యాణలక్ష్మి-షాదీ ముబారక్ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ జైపూర్ మండల నాయకులు ధర్నా నిర్వహించారు.జైపూర్ మండల కేంద్రంలోని ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట నిర్వహించిన ఈ ధర్నాలో కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి-షాదీ ముబారక్ పథకాన్ని ఉద్దేశపూర్వకంగా నిలిపివేసిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఈ పథకాన్ని ఎలాంటి జాప్యం లేకుండా యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్‌కు అందజేశారు. పథకాన్ని కొనసాగిస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# రైతులు పంటల వైవిధ్యీకరణపై దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**






**మంచిర్యాల,జనం పవర్ జర్నలిస్టు :-( స్టాఫ్ రిపోర్టర్ గుడికందుల రాంబాబు ) ఆగస్టు 17 :**

మంచిర్యాల జిల్లాలోని రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశానికి నీటిపారుదల శాఖ ఎస్.ఈ. విష్ణు ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం, భూగర్భ జలమట్టాలు తగ్గిపోవడం వంటి పరిస్థితుల నేపథ్యంలో రైతులు పంటల వైవిధ్యీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్‌తో పాటు రానున్న రబీ సీజన్‌లోనూ నీటి లభ్యత విషయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటిని మొదటి ప్రాధాన్యతగా త్రాగునీటి అవసరాలకు వినియోగించాల్సిన పరిస్థితి ఉందని, గొల??లవాగు ప్రాజెక్టుతో పాటు ఇతర ప్రాజెక్టులలోనూ వరి సాగుకు అవసరమైన స్థాయిలో నీరు అందుబాటులో ఉండే అవకాశం లేదని తెలిపారు. వరి పంటకు ఒక ఎకరాకు అవసరమయ్యే నీటితో సమానమయ్యే నీటిని వినియోగించి సుమారు 3 నుంచి 4 ఎకరాలలో ఆరు తడి పంటలను సాగు చేయవచ్చని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో రైతులు వరి నాట్లు వేస్తే పంటకు అవసరమైన నీరు పూర్తిస్థాయిలో అందకపోవడంతో పంట ఎండిపోయే ప్రమాదం, దిగుబడి తగ్గడం, ధాన్యం నాణ్యత దెబ్బతినడం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. నీటి కొరత కారణంగా వరి గింజ పరిమాణం తగ్గి, దిగుబడి తగ్గడంతో పాటు పంటను మార్కెట్‌లో విక్రయించడంలోనూ రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో మొక్కజొన్న, కంది, పెసలు, మినుములు, అలసందులు వంటి తక్కువ నీటితో సాగు చేయగల పంటలను రైతులు ఎంచుకోవాలని, ఈ పంటలకు అవసరమైన మేరకు నీటిని అందించగలిగే అవకాశం ఉన్నందున పంటలు విజయవంతంగా సాగయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పప్పుధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు రైతులకు అవసరమైన విత్తనాలను కూడా అందించే చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మొక్కజొన్న, కంది, పెసలు, మినుములు తదితర పంటలకు ప్రభుత్వం కనీస మద్దతు ధర కల్పిస్తోందని, మొక్కజొన్నకు బహిరంగ మార్కెట్‌లో గరిష్ట మద్దతు ధర కంటే ఎక్కువ ధర లభిస్తున్న సందర్భాలు కూడా ఉన్నాయని తెలిపారు. నీటి లభ్యత, వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జూన్ 1వ తేదీ నుంచే రైతులకు పంటల ఎంపికపై అవగాహన కల్పిస్తున్నామని, అయినప్పటికీ కొంతమంది రైతులు వరి సాగు చేయాలని నిర్ణయిస్తే భవిష్యత్తులో నీటి కొరత కారణంగా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని తెలిపారు. భూగర్భ జలమట్టాలు తగ్గిన నేపథ్యంలో బోర్లపై ఆధారపడే రైతులు సైతం నీటి సమస్యను ఎదుర్కొనే అవకాశం ఉందని, రైతులు పరిస్థితులను అంచనా వేసి నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత నీటి పరిస్థితులపై రైతులకు వాస్తవ పరిస్థితిని వివరించి, పంటల వైవిధ్యీకరణపై అవగాహన కల్పించడంలో మీడియా సంస్థలు కూడా భాగస్వాములు కావాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో నీటి లభ్యత, వర్షపాతం విషయంలో అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టడం అవసరమని తెలిపారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ ఎక్కువ విస్తీర్ణంలో పంటలు పండించాలంటే వరికి బదులుగా తక్కువ నీటితో సాగు చేసే పంటలను ఎంచుకోవాలని, ప్రస్తుత పరిస్థితులలో వరి సాగు చేసి నీటి కొరతతో పంట నష్టపోయే కంటే మొక్కజొన్న, కంది, పెసలు, మినుములు, అలసందులు వంటి పంటలను సాగు చేయడం రైతులకు ప్రయోజనకరమని తెలిపారు. రైతులు నీటి లభ్యతను ముందుగానే అంచనా వేసుకొని, వ్యవసాయ, వ్యవసాయ విస్తరణ, సాగునీటి శాఖల అధికారుల సూచనలు పాటిస్తూ పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులు పెడితే అధికారులకు చర్యలు తప్పవు

- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్ కుమార్ హెచ్చరిక
- మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రోద్బలంతోనే తప్పుడు కేసులు



**దండేపల్లి , జనం పవర్ జర్నలిస్టు : ( ఎస్ కె సద్దాం హుస్సేన్) ఆగస్టు 17)**

మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రోద్బలంతో దండేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులపై అధికారులతో తప్పుడు కేసులు పెట్టించడం దారుణమని, ఇటువంటి అధికారులపై భవిష్యత్తులో చట్టపరమైన చర్యలు తప్పవని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ తీవ్రంగా హెచ్చరించారు.దండేపల్లి మండలంలోని గూడెం లిఫ్ట్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15న రోజు మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు పుట్టినరోజును పురస్కరించుకొని దండేపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు గూడెం లిఫ్ట్ వద్ద కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గూడెం లిఫ్ట్ ఐఇజు గారికి మండల పార్టీ అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్ ఫోన్ చేసి ముందస్తుగా పర్మిషన్ తీసుకున్నారు. ఐఇజు అనుమతి ఇవ్వడం, గేటు వద్ద ఉన్న సిబ్బంది గేటు తెరవడంతోనే వేడుకలు జరిగాయి.బిఆర్ఎస్ నాయకులు మరియు దివాకర్ రావు గారిపై ఉన్న రాజకీయ కోపంతో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సంబంధిత ఐఇజు పై ఒత్తిడి తెచ్చి, అదే రోజు సాయంత్రం తమ పార్టీ నాయకులపై అక్రమంగా కేసు నమోదు చేయించారని విజిత్ కుమార్ మండిపడ్డారు.”అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. ఎమ్మెల్యే చెప్పాడని అధికారులు చట్టవిరుద్ధంగా నడుచుకుంటే, రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అటువంటి అధికారులపై చట్టపరమైన చర్యలు గురికాక తప్పవు.”అని తప్పుడు కేసులు పెట్టిన అధికారిపై చర్యలు తీసుకోవాలి.కేసులు పెట్టి బిఆర్ఎస్ నాయకులను భయభ్రాంతులకు గురిచేయలేరని తేల్చిచెప్పారు. అనుమతి ఇచ్చిన తర్వాత కూడా తప్పుడు ఫిర్యాదు చేసిన సంబంధిత అధికారిపై తక్షణమే కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో దండేపల్లి మరియు లక్షెట్టిపేట మండలాల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి

**తెలంగాణ రాష్ట్ర ఆటో మోటారు యాప్ ఆధారిత జేఏసీ 18 సంఘాల రాష్ట్ర నాయకులు ఇచ్చిన పిలుపుమేరకు మంచిర్యాల జిల్లాలో వేలాది మందితో ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి**

**మంచిర్యాల,జనం పవర్ జర్నలిస్టు, స్టాప్ రిపోర్టర్ గుడికందుల రాంబాబు, ఆగస్టు 17**

మంచిర్యాల జిల్లాలోని కలెక్టర్ కుమార్ దీపక్ గారికి మరియు సబ్ కలెక్టర్ గారికి ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రధాన మైన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించిన ఐక్య కార్యచరణ సమితి సభ్యులు తాండూరు మండల్ ఆటో యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ హబీబ్ పాషా 2023 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరచి ప్రభుత్వం మొండి వైఖరి చూపిస్తుందని ఇప్పటికే ఫ్రీ బస్సు వల్ల 205 మంది ఆటో కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నారని కనీసం వారిని పరామర్శించపోగా 2023 ఎన్నికల సంగ్రామంలో ఆటో డ్రైవర్లకు 12 వేల రూపాయలు సంవత్సరానికి ఇస్తామని ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పిన ఎన్నికల్లో గెలిచిన తర్వా ఆటో కార్మికులను పూర్తిగా విస్మరించిందని ఆయన అన్నారు ప్రభుత్వ మొండి వైఖరి చూస్తుంటే బొంబాయి తరహాలో ఆటోలు రోడ్డు మీద కనబడకుండా ఎలాగైతే నల్ల టాక్స్ లను తీసుకొచ్చిందో అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫస్ట్ మాల్ టు లాస్ట్ మై లానే సిద్ధాంతాన్ని పెట్టుకొని అగ్రిగేట్ అనే కార్పొరేట్ కంపెనీకి ఇవి ఆటోలు ఇచ్చి వారికి కాంట్రాక్టు కట్టబెట్టి ఆర్టీసీ బస్సులోనే టికెట్ కొట్టి ప్రయాణికులను గమనిస్తానం చేర్చే కుట్ర చేస్తుందని ఇప్పటికే ఫ్రీ బస్సుతో నష్టపోతున్న తమకు ఇంకా ఈ పథకం ద్వారా ఆటో కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఒకవేళ ఈ పథకాన్ని రద్దు చేయకపోతే



ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయకపోతే ఆగస్టు 24 ఉదయం నుంచి నిరవారిదిక సమ్మెకు కొనసాగిస్తామని తెలంగాణ రాష్ట్రంలోని ఆటో కార్మికులందరూ ఈ సమ్మెలో పాల్గొనాలని ఆయన అన్నారు ఇప్పుడు జరుగుతున్న వర్షాకాల శాసనసభ సమావేశాల్లో మాట్లాడి క్యాబినెట్ మీటింగ్ పెట్టి కార్మిక సంఘాల నాయకులతో చర్చలకు సిద్ధమవకపోతే అవసరమైతే అసెంబ్లీ ముట్టడితోపాటు ఎమ్మెల్యేల మంత్రుల ముఖ్యమంత్రి గారి ఇల్లు కూడా ముట్టడిస్తామని ఆయన అన్నారు

**ప్రధానమైన డిమాండ్లు**

1)సంక్షేమ బోర్డు ఏర్పాటు

2 సంవత్సరానికి ఇస్తానన్న12000.కాకుండా 15000 రూపాయలు వెంటనే మంజూరు చేయాలని

3) చనిపోయిన ఆటో కార్మికులకు 20 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇస్తూ వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని

4) జిల్లా మండల పట్టణ కేంద్రాల్లో ఆటోబవను ఏర్పాటు చేయాలని

5) ఫస్ట్ మైల్ టు లాస్ట్ మైల్ అంటూ అగ్రికేట్ కార్పొరేట్ సంస్థ ద్వారా ఇవి ఆటోలు తీసుకురావడం రద్దు చేయాలి లేదా ఆ ఇవి ఆటోలు మాకే ఇచ్చి మా ద్వారానే ఫస్ట్ మల్టీ లాస్ట్ మైల్ విధానాన్ని ఆచరణలో పెట్టాలని

6) గత ప్రభుత్వంలో ఏదైతే ఐదు లక్షల ప్రమాద మీద బీమా ఉందో దాన్ని 15 లక్షలు గా రూపొందించి చేయాలని

7) ప్రభుత్వ ఉద్యోగుల తరహా హెల్త్ కార్డులు ఇవ్వాలని

8) హైదరాబాద్ ఆటో కార్మికులకు మీటర్ చార్జీలు పెంచాలని

ఇలా 15 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు తదనంతరం వినతి పత్రం ఇచ్చినట్టు రిసీవ్డ్ కాఫీ తీసుకున్నారు ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు హబీబ్ తో పాటు వివిధ సంఘాల మరియు లోకల్ యూనియన్ల మంచిర్యాల జిల్లా నాయకులు మండల స్థాయి నాయకులు వివిధ అడ్డాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు కోశాధికారులు మా తోటి ఆటో కార్మికులు పాల్గొన్నారు





## జైపూర్ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా సుర సంజయ్ నియామకం

**జనం పవర్ జర్నలిస్ట్,జైపూర్, చెన్నూరు ఆర్సి, రేగుంట వెంకటేష్ ఆగస్టు: 17**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండల లోని కాంగ్రెస్ పార్టీ నూతన ప్రధాన కార్యదర్శిగా సుర సంజయ్ నియమితులయ్యారు. జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్ల విశ్వంభర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంజయ్‌కు ఈ బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా నూతన ప్రధాన కార్యదర్శి సుర సంజయ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, జైపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్టం చేస్తూ, కార్యకర్తలను సమన్వయం చేసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సుర సంజయ్‌కు అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతలతో పార్టీకి మరింత సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ వేముల రవి, రామారావుపేట సర్పంచ్ పులి రాజశేఖర్, ఎలకంటి సర్పంచ్ గుడెల్లి శ్రీనివాసరెడ్డి, వేలాల సర్పంచ్ డేగ స్వప్న--నగేష్, చీర్ల శిశిందర్ యాదవ్, చెన్నూర్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇలియాజుద్దీన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాసిపేట సతీష్ కుమార్, రామారావుపేట కుల పెద్దమనిషి కుర్మా కాసు బీరయ్య, గ్రామ నాయకులు బొద్దున రాజుతో పాటు జైపూర్ మండల యువత, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.జైపూర్ మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని నాయకులు తెలిపారు.





## రెసిడెన్షియల్ బాలికల కళాశాలను సందర్శించిన ఎంపీ నగేష్

**జనం పవర్ జర్నలిస్టు వేల్పుల నగేష్ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి ఆగస్టు 17,**

ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని బూసి మెట్ట ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల బాలికల జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని వసతులు సౌకర్యాల గురించి విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో షాట్ పుట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, నాయకురాలు, మోతే రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం

- 24.18 కోట్ల రూపాయల ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం
- లక్ష్మి ఇండస్ట్రీస్ ఇద్దరు యజమానుల అరెస్ట్
- రామగుండం పోలీస్ కమీషనరేట్



**జనం పవర్ జర్నలిస్టు, వేల్పుల నాగేష్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఆగస్ట్ 17**

సుల్తానాబాద్ పరిధిలో రూ.24.18 కోట్ల విలువైన ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి తెలిపారు.సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ జి. కృష్ణతో కలిసి సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ వివరాలు వెల్లడించారు.

అరెస్ట్ అయిన నిందితులు:

**ఎ-1:** రేణికుంట మధు, 46, మేనేజింగ్ పార్టనర్,ఎం/ఎస్. లక్ష్మి ఇండస్ట్రీస్, వల్లంపట్ల, ఇల్లంతకుంట మండలం, సిరిసిల్ల జిల్లా

**ఎ-2:** రేణికుంట రవీందర్ రెడ్డి, పార్టనర్, ఎం/ఎస్. లక్ష్మి ఇండస్ట్రీస్

**కేసు వివరాలు**

కెఎంఎస్ 2023-24లో టిజిఎస్‌సిఎస్‌సిఎల్, పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో సుగ్లాంపల్లిలోని ఎం/ఎస్. లక్ష్మి ఇండస్ట్రీస్‌కు కస్టమ్ మిల్లింగ్ కోసం 10,015.636 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ ధాన్యం అప్పగించారు.దీనికి గాను 6,662.880 మెట్రిక్ టన్నుల సి ఎం ఆర్ బియ్యం ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉండగా, మిల్లర్ కేవలం 1,577.289 మెట్రిక్ టన్నులు మాత్రమే అందించారు. 64.872 మెట్రిక్ టన్నులకు సమానమైన నగదును చెల్లించారు.దీంతో 5,020.719 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ బియ్యం బకాయి ఉండగా, దానికి సమానమైన 7,493.610 మెట్రిక్ టన్నుల ధాన్యం డిఫాల్ట్ అయిందనీ,దీని వల్ల ప్రభుత్వానికి లిరూ.24,18,59,070/-రూపాయల ఆర్థిక నష్టం జరిగిందని వెల్లడించారు.ఈ నెల ఆరో తేదీన సివిల్ సప్లైస్ అధికారులు మిల్లును తనిఖీ చేయగా, అప్పగించిన ధాన్యం స్టాక్ అక్కడ లేకపోవడంతో దారి మళ్లించినట్లు నిర్ధారించారు.టిజిఎస్‌సిఎస్‌సిఎల్ పెద్దపల్లి జిల్లా మేనేజర్ ముప్పిడి శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు సుల్తానాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ప్రభుత్వ ధాన్యం, బియ్యం విషయంలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.



## ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ నిరసన

■సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైంది
■బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హన్మంతరావు, పీఏసీఎస్ చైర్మన్ సురేష్ ఆడే

నార్నూర్, జనం పవర్ జర్నలిస్ట్(ఆగస్టు 17):
నార్నూర్ మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ తీరుపై నిరసన చేపట్టారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతు భరోసా తదితర సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హన్మంతరావు, పీఏసీఎస్ చైర్మన్ సురేష్ ఆడే మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని విమర్శించారు. ముఖ్యంగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందడంలో జాప్యం జరుగుతోందని, రైతు భరోసా సొమ్ము కూడా పలువురు రైతులకు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రయోజనం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న సంక్షేమ పథకాల నిధులను విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.





## జిల్లా కాంగ్రెస్ పార్టీ పి.ఏ.సి. సమావేశం

పాల్గొన్న మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ

జనం పవర్ జర్నలిస్ట్, వేల్పుల నగేష్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఆగస్టు 17,
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సచిన్ సావంత్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పి.ఏ.సి సమావేశంలో మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ తో కలిసి సమావేశంలో పాల్గొన్న మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు గడ్డం వినోద్ ఎంపీ గడ్డం వంశీ కృష్ణ పెద్దపల్లి పార్లమెంట్ ఇంఛార్జి రెహ్మత్ మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, లక్షెట్టిపేట్ మున్సిపల్ చైర్మన్ దొంత అంజలి నర్సయ్య, మంచిర్యాల జిల్లా రాజీపీర్స్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, జిల్లా ఓబీసీ అధ్యక్షులు వొడ్డె రాజమౌళి, జిల్లా మైనారిటీ అధ్యక్షులు, కార్పొరేటర్ ఖలీద్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, కార్పొరేటర్ పెంట రజిత తదితరులు పాల్గొన్నారు.

# యాదవులకు కేబినెట్‌లో స్థానం కల్పించాలి

డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ డిమాండ్

జన పవర్ జర్నలిస్ట్, చెన్నూర్ ఆర్సి, రేగుంట వెంకటేష్, ఆగస్టు 17
మంచిర్యాల జిల్లా భీమారం మండలం యాదవ సామాజిక వర్గానికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ డిమాండ్ చేశారు.భీమారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు చిల్లారపు సంతోష్ కుమార్ యాదవ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మెండే మల్లేష్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ యాదవ సామాజిక వర్గానికి కేబినెట్‌లో ఒక స్థానం కల్పించాలని కోరారు. రాష్ట్రంలో గొల్ల, కురుమలు గణనీయమైన జనాభాను కలిగి ఉన్నప్పటికీ, ప్రస్తుతం కేబినెట్‌లో యాదవులకు ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గొల్ల, కురుమలు, గొర్రెలు, మేకల పెంపకం వృత్తిదారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వారికి సంబంధించిన సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయడానికి కేబినెట్‌లో యాదవులకు ప్రాతినిధ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు.రాబోయే మంత్రివర్గ



విస్తరణలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్కు మంత్రి పదవి ఇవ్వాలని డాక్టర్ అశోక్ యాదవ్ డిమాండ్ చేశారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి వి. నవీన్ యాదవ్ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. యాదవ సామాజిక వర్గానికి చెందిన యువ నాయకుడిగా ఆయనకు మంత్రి పదవి కల్పించడం ద్వారా యాదవులకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం లభిస్తుందని అన్నారు.గొల్ల, కురుమలు మరియు గొర్రెలు, మేకల పెంపకాన్ని వృత్తిగా కొనసాగిస్తున్న కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు చిల్లారపు సంతోష్ కుమార్ యాదవ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మెండే మల్లేష్ యాదవ్, గౌరవ అధ్యక్షులు వేల్పుల పర్వతాలు యాదవ్, మండల ఉపాధ్యక్షులు కేశవేణి సత్యనారాయణ యాదవ్, సలహాదారు రేషవేణి శ్రీనివాస్ యాదవ్, కొమురయ్య యాదవ్, మేకల రాజ్ కుమార్ యాదవ్, కొమ్ము కిట్టయ్య యాదవ్, మండే కోమురన్న యాదవ్, సాగర్ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మునిసిపల్ కమిషనర్ దృష్టికి సమస్యలు తీసుకెళ్లిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్





మంచిర్యాల,జనం పవర్ జర్నలిస్టు:-( రిపోర్టర్ ఆర్సి కందునూరి ప్రభాకర్) ఆగస్టు 17
మంచిర్యాల జిల్లాలోని రామకృష్ణాపూర్ క్యాతనపల్లి మునిసిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కాంగ్రెస్ పార్టీ–రామకృష్ణాపూర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి, అక్కడ నివసిస్తున్న లబ్ధిదారులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ--రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ తెలిపారు.

ఈ సందర్భం గాఆయన మాట్లాడుతూ.. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు ప్రధానంగా డ్రైనేజీ సమస్య, రోడ్ల సమస్య, తాగునీటి ఇబ్బందులు, స్ట్రీట్ లైట్ల ఏర్పాటు, చెట్ల పొదలు తొలగించడం, ప్రహరీ గోడ నిర్మాణం వంటి సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే మునిసిపల్ కమిషనర్ మురళీకృష్ణ దృష్టికి తీసుకెళ్లామని, ఆయన సానుకూలంగా స్పందించి సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు.

2019లో అప్పటి ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించి, సుమారు రూ.15 కోట్ల వ్యయంతో 2022లో నిర్మాణాన్ని పూర్తి చేసినప్పటికీ, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించడంలో జాప్యం జరిగిందని



పేర్కొన్నారు. దీంతో కొంతకాలం ఇళ్లు ఖాళీగా ఉండటంతో కిటికీలు, తలుపులు, వాటర్ ట్యాంకులు, స్ట్రీట్ లైట్లు తదితర సదుపాయాలు శిథిలావస్థకు చేరడంతో పాటు, ఆ ప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని తెలిపారు.2023లో గౌరవ చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి గారు ఎన్నికైన అనంతరం, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మరమ్మతులు చేసి అర్హులైన లబ్ధిదారులకు అందించాలని వినతిపత్రం అందజేశామని గుర్తు చేశారు. తమ విజ్ఞప్తిపై వెంటనే స్పందించిన గౌరవ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి గారు రూ.27 లక్షల నిధులు మంజూరు చేయించి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారని చెప్పారు. ఆ తర్వాత 2025లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని తెలిపారు.

ప్రస్తుతం లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా గౌరవ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి గారి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన సహకారం అందించేలా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.క్యాతనపల్లి మునిసిపాలిటీ లో పాలకవర్గం ఏదైనా కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందని , ప్రజలకు సంబంధించిన సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అవి పరిష్కారం అయ్యే వరకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు పల్లె రాజు, కౌన్సిలర్లు గుర్రం శ్రీనివాస్, పల్లె శ్రీదేవి, మాజీ జెడ్పిటిసి యాకూబ్ అలీ, మాజీ చైర్ పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, సృజన, ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి రాజేష్ నాయకులు కొక్కుల సతీష్, కట్ల రమేష్, నక్క శ్రీనివాస్, మస్కం సంపత్, నాగుల రాజ్ కుమార్, జోగుల వెంకటేశ్వర్లు, నేరెళ్ల చంద్రయ్య, రాంసాయి , శంకర్, రాజు మహిళా నాయకులు రాజేశ్వరి, దీప, పుష్ప తదితరులు పాల్గొన్నారు

# నవజాత శిశువు మృతి కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్

జనం పవర్ జర్నలిస్టు వేల్పుల నగేష్ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి ఆగస్టు 17
మంచిర్యాల జిల్లా, సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నవజాత మగ శిశువును చెట్ల పొదల్లో వదిలివేయడంతో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటనకు సంబంధించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ తెలిపారు.మరో నిందితుడు పరారీలో ఉన్నాడని,అతని కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.చైల్డ్ హెల్ప్‌లైన్ సెంటర్ జిల్లా సమన్వయకర్త మంతెన ప్రేమ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 206/2026, భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 91, 93,105,45,3(5) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ కేసులో ప్రధాన నిందితురాలు గోమాస సంధ్య (30). భర్తతో మనస్పర్థల కారణంగా గత మూడేళ్లుగా తల్లిగారి వద్ద నివసిస్తున్న ఆమెకు రామగిరి శ్రీనివాస్‌తో పరిచయం ఏర్పడింది.ఇద్దరి మధ్య ఏర్పడిన సంబంధం కారణంగా సంధ్య గర్భం దాల్చింది.గర్భాన్ని తొలగించేందుకు సంధ్య,శ్రీనివాస్‌లు మెడికల్ షాపులో పనిచేసే తంగళ్ళపల్లి మనోజ్ కుమార్‌ను సంప్రదించారు. మనోజ్ కుమార్ తనతో కలిసి పనిచేసే చేల్లోజు సాయి కృష్ణను సంప్రదించగా, అతను ఐదు మాత్రలు తీసుకువచ్చి మనోజ్ కుమార్‌కు అందించాడు. అనంతరం ఆ మాత్రలను మనోజ్ కుమార్ సంధ్యకు అందించాడు.
మాత్రలు తీసుకున్న అనంతరం 10-08-2026న సంధ్యకు మగ శిశువు జన్మించాడు. అనంతరం శిశువును ఎవరికీ కనిపించకుండా చేయాలనే ఉద్దేశంతో సంధ్య,శ్రీనివాస్‌లు శిశువును లక్ష్మీనగర్ సమీపంలోని చెట్ల పొదల్లో వదిలివేయాలని నిర్ణయించుకున్నారు. శ్రీనివాస్ శిశువును అక్కడ వదిలివేసి వెళ్లిపోయాడు.

శిశువు ఏడుపు విన్న స్థానికులు వెంటనే 112కు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని శిశువును




ఆసుపత్రికి తరలించారు.అయితే చికిత్స పొందుతూ శిశువు మృతి చెందాడు.

**అరెస్టయిన నిందితులు**

ఎ-1.గోమాస సంధ్య, భర్త పేరు సాయి, వయస్సు 30 సం.లు,శ్రీ లక్ష్మీనగర్,సీసీసీ నస్పూర్.

ఎ-3. తంగళ్ళపల్లి మనోజ్ కుమార్, తండ్రి పేరు లింగమూర్తి, వయస్సు 21 సం.లు,శ్రీ లక్ష్మీనగర్,సీసీసీ నస్పూర్.ప్రస్తుతం మంచిర్యాలలో నివాసం.

ఎ-4. చేల్లోజు సాయి కృష్ణ,తండ్రి పేరు శంకర్,వయస్సు 34 సం.లు,బైపాస్ రోడ్, మంచిర్యాల.

**పరారీలో ఉన్న నిందితుడు:**

ఎ-2. రామగిరి శ్రీనివాస్,తండ్రి పేరు నారాయణ, శ్రీ లక్ష్మీనగర్,సీసీసీ నస్పూర్.ఇతని కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

స్వాధీనం చేసుకున్న వస్తువులు

ఎ-1 సంధ్య వద్ద నుంచి:
- మైఫెప్రిస్టోన్, మిసోప్రోస్టోల్ మాత్రలు కలిగిన కాంబీప్యాక్ స్ట్రిప్
- రియల్‌మీ నలుపు రంగు స్మార్ట్‌ఫోన్

ఎ-3 మనోజ్ కుమార్ వద్ద నుంచి:
- ఐక్యూ జెడ్7 ప్రో నీలం రంగు స్మార్ట్‌ఫోన్

ఎ-4 సాయి కృష్ణ వద్ద నుంచి:
- రెడ్‌మీ నలుపు, ఎరుపు రంగు స్మార్ట్‌ఫోన్

అరెస్టు చేసిన ముగ్గురు నిందితులను తదుపరి చట్టపరమైన ప్రక్రియలో భాగంగా సంబంధిత కోర్టులో హాజరుపరిచారు.
ఫిర్యాదు అందిన వెంటనే మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్ ఆధ్వర్యంలో పోలీసులు వేగవంతంగా దర్యాప్తు చేపట్టారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ, ఖచ్చితమైన నిఘాతో అతి తక్కువ సమయంలోనే కేసును ఛేదించారు.కేసు దర్యాప్తు అధికారిగా వ్యవహరించిన మంచిర్యాల రూరల్ సర్కిల్ సీఐ జి. రవీందర్,దర్యాప్తులో సహకరించిన సీసీసీ నస్పూర్ ఎస్ఐ-1 ఎం. ప్రశాంత్,ఎస్ఐ-2 టి. జితేందర్ సింగ్, ఏఎస్సై ఎం.డి. ఇజాజ్,పోలీస్ కానిస్టేబుళ్లు వెంకటసాయి, నరేందర్ మరియు ఇతర పోలీస్ సిబ్బందిని డీసీపీ ఎ. భాస్కర్ అభినందించారు.

# ‘నిర్మాత మీరే కదా...రాముడిగా కాకుండా రావణుడిగా ఎందుకు చేశారు?’

## యశ్ కు సూటి ప్రశ్న

రామాయణం ఇతిహాసంగా తెరకెక్కే ఏ సినిమాలోనైనా సరే స్టార్ హీరో ఎవరైనా శ్రీరాముడి పాత్రనే ఎంపిక చేసుకుంటారు. ముఖ్యంగా పాన్ఇండియా హీరోలు అయితే పక్కాగా రాముడి పాత్రలోనే కనిపించాలని అనుకుంటారు. అయితే కేజీఎఫ్ సినిమాలతో దేశవ్యాప్తంగా పాపులరైన యశ్ మాత్రం, నితేశ్ తివారీ తెరకెక్కిస్తున్న రామాయణంలో రావణుడి పాత్రను ఒప్పుకున్నారు. ఈ విషయం బయటకు వచ్చిన కొత్తలో ఫ్యాన్స్? కూడా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పైగా ఈ సినిమాకు యశ్ కో ప్రొడ్యూసర్ కూడాను. కావాలంటే ఆ రాముడి వేషం ఆయనే వేయొచ్చు. కానీ యశ్ ఎందుకు రావణుడి పాత్రకు ఓకే చెప్పారోనని అందరికీ ఓ సందేహం వచ్చింది. అయితే ఆ డౌట్?ను ఆయనే స్వయంగా క్లియర్ చేశారు.

ఇదే కారణం!

తన కొత్త సినిమా టాక్సిక్? ప్రమోషన్స్?లో భాగంగా యశ్ నేషనల్ మీడియా ఇంటర్వ్యూలో ఇటీవల పాల్గొన్నారు. ఇందులో ఆయనకు ఈ ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. ‘మీరు రామాయణ సినిమాకు సహ నిర్మాతగా ఉన్నారు. అంటే ఏ పాత్రను ఎవరికి ఇవ్వాలో అనే స్వేచ్ఛ కూడా మీకు ఉంది. అలాంటప్పుడు రాముడి పాత్ర కాకుండా రావణుడి క్యారెక్టర్?ను మీరు ఎంపిక చేసుకున్నారు. ఇందుకు కారణం ఏంటి?’ అని ఆయన ప్రశ్న ఎదురైంది. దీనికి స్టార్?డమ్?ను పక్కనపెట్టేసి తనను నెగిటివ్ పాత్ర ఎలా ఆకర్షించిందో వివరించారు.

ఈగో పక్కనపెట్టేశాం

‘శ్రీరాముడి గొప్పతనం, మంచితనం చెప్పాలంటే రావణుడి పాత్ర కూడా అంతే బలంగా ఉండాలి. ఈ నెగిటివ్ పాత్రలో నాకంటే ఎవరు బాగా చేయలేరని నాకు అనిపించింది. దీనికి నేనైతేనే న్యాయం చేయగలనని నమ్మకం కలిగింది. రావణుడిని చూడగానే ‘అతనిని ఎలా చంపాలి?’ అనే ఆలోచన కలగాలి. అందుకే రావణుడి పాత్ర చేస్తున్నాను. మంచి పాత్రలు చేసినా నేను అద్భుతంగా చేయగలను. అన్నింకంటే ముఖ్యంగా మేం ఈ ప్రాజెక్ట్?ను ఏ నటుడి స్టార్?డమ్? కోసమో చేయట్లేదు. ఈగో పక్కన పెట్టేసి అందరం కష్టపడి పని చేస్తున్నాం. అత్యుత్తమ టెక్నిషియన్లు రామాయణం కోసం పని చేస్తున్నారు’ అని యశ్ తన పాత్ర ఎంపికపై స్పష్టతనిచ్చారు.


నితీశ్ తివారీ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో రణ్?బీర్ రాముడిగా, సాయిపల్లవి సీతగా, యశ్ రావణుడిగా నటిస్తున్నారు. వీళ్లతోపాటు రామాయణలో మిగిలి ఇతర కీలక పాత్రలను ఆయా నటీనటులు పోషిస్తున్నారు. నమిత్ మల్హోత్ర, యశ్ సంయుక్తంగా ఇది నిర్మిస్తున్నారు. రెండు భాగాలుగా తెరకెక్కిన రామాయణ తొలి పార్ట్ 2026 దీపావళికి రానుంది. రెండో భాగం వచ్చే ఏడాది దీపావళికి రిలీజ్



# ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్..

## పీవీ సింధు శుభారంభం

ఇంటర్నెట్ డెస్క్: భారత స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో శుభారంభం చేసింది. ఢిల్లీ వేదికగా నేడు మొదలైన బీడబ్ల్యూఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో మహిళల సింగిల్స్ రౌండ్ ఆఫ్ 64లో ఐర్లాండ్‌కు చెందిన సోఫియా నోబెల్‌పై సింధు 21-7, 21-11 తేడాతో సునాయస విజయం సాధించింది. కేవలం 28 నిమిషాల్లోనే మ్యాచ్‌ను ముగించి తదుపరి రౌండ్‌కు దూసుకెళ్లింది.ప్రపంచ 9వ ర్యాంకర్‌గా బరిలోకి దిగిన సింధు.. 21 ఏళ్ల సోఫియా నోబెల్‌తో తొలిసారి తలపడింది. మ్యాచ్ ఆరంభం నుంచే సింధు దూకుడుగా ఆడింది. వరుస పాయింట్లు సాధిస్తూ ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచింది. దీంతో తొలి గేమ్‌లో నోబెల్‌కు ఏమాత్రం అవకాశం ఇవ్వని సింధు.. 21-7తో గేమ్‌ను సొంతం చేసుకుంది. రెండో గేమ్‌ను కూడా సింధు నాలుగు పాయింట్ల ఆధిక్యంతో ప్రారంభించింది. అయితే నోబెల్ పుంజుకునే ప్రయత్నం చేసింది. వేగాన్ని మార్చి వరుసగా పాయింట్లు సాధించడంతో కొంతసేపు పోటీ హోరాహోరీగా సాగింది. అయినప్పటికీ



కీలక దశలో సింధు తన అనుభవాన్ని చూపించింది. వరుసగా ఏడు పాయింట్లు సాధించి మ్యాచ్‌పై పూర్తి పట్టు సాధించింది. చివరకు 21-11తో రెండో గేమ్‌ను కూడా గెలుచుకుని మ్యాచ్‌ను 2-0తో ముగించింది. దీంతో మహిళల సింగిల్స్ రౌండ్ ఆఫ్ 64ను విజయంతో అధిగమించింది.

**డబుల్స్ విభాగంలో..**

మహిళల డబుల్స్‌లో గాయత్రి గోపీచంద్-ట్రీసా జాలీ జంట తొలి రౌండ్‌లో విజయం సాధించి రౌండ్ ఆఫ్ 32కు దూసుకెళ్లింది. ఈ జోడీ వరుస గేమ్‌ల్లో 21-9, 21-13 తేడాతో స్పెయిన్‌కు చెందిన పౌలా-లూసియా జంటను చిత్తు చేసింది. పురుషుల డబుల్స్‌లో ఎంఆర్ అర్జున్-హరిహరన్ జంట కూడా తదుపరి రౌండ్‌కు అర్హత సాధించింది.

# ఫొటోల కోసమే పిలిచారా?..

## ఓ స్కూల్ యాజమాన్యంపై కపిల్ దేవ్ ఫైర్

ఇంటర్నెట్ డెస్క్: భారత మాజీ కెప్టెన్, దిగ్గజ ఆల్‌రౌండర్ కపిల్ దేవ్ ఓ పాఠశాల యాజమాన్యంపై తీవ్ర వ్యక్తం చేశాడు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కపిల్ దేవ్.. కార్యక్రమం నిర్వహించిన తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. అయితే రెండు రోజుల తర్వాత ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. వీడియో ప్రకారం.. కపిల్ దేవ్ వేదికపైకి వచ్చి విద్యార్థులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాలలో సరైన వ్యవస్థ, క్రమశిక్షణ ఉండాలని సూచించారు.‘స్కూల్‌లో అసలు వ్యవస్థ అనేదే లేదు. ఇలా ఎలా జరుగుతుంది? పాఠశాలలో సరైన సదుపాయాలు కూడా లేవు. నన్ను కేవలం ఫొటో కోసమే ఇక్కడికి పిలిచారా? ఆ విషయం ఏదో ముందే చెబితే దానికి ప్రత్యేకంగా సమయం కేటాయించేవాడిని. ఇక్కడ ఒక ఫ్యాన్ కూడా లేదు. సదుపాయాలు సరిగ్గా లేవు. చెప్పిన టైమ్‌కి, షెడ్యూల్ ప్రకారం కార్యక్రమం జరగలేదు. నేను చాలా సేపు ఇక్కడ ఎదురుచూస్తూ కూర్చోవాల్సి వచ్చింది. నాతో ఫొటోల కోసమే ఇక్కడికి పిలిపించారన్నట్లు అందరూ ప్రవర్తిస్తున్నారు. దానివల్ల



కార్యక్రమం ఆలస్యమైంది’ అంటూ కపిల్ దేవ్ ఫైరయ్యాడు. ఆ తర్వాత ఉపాధ్యాయులకు తగిన గౌరవం ఇవ్వాలని కూడా కపిల్ దేవ్ విద్యార్థులకు సూచించినట్లు వీడియోలో కనిపిస్తోంది. పాఠశాల కార్యక్రమాలు పక్కా ప్రణాళికతో, క్రమశిక్షణతో నిర్వహించాలని అతడు చెప్పిన మాటలు ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారాయి.

# SPORTS

## టెస్టుల్లో అరుదైన ఘనత.. కపిల్ దేవ్ సరసన రవీంద్ర జడేజా



ఇంటర్నెట్ డెస్క్: టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా టెస్టు క్రికెట్‌లో అరుదైన ఘనత సాధించాడు. శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టులో 350 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. మూడో రోజు శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో కేశర నువాంతను ఔట్ చేసి ఈ అరుదైన క్లబ్‌లో చేరాడు. దీంతో ఈ ఘనత సాధించిన ఐదో భారత బౌలర్‌గా జడ్డూ రికార్డు సృష్టించాడు. అనిల్ కుంబ్లే(619 వికెట్లు), రవిచంద్రన్ అశ్విన్(537), కపిల్ దేవ్(434), హర్భజన్ సింగ్(417) ఈ జాబితాలో ఉన్నారు.దీంతో పాటు, టెస్టు క్రికెట్ చరిత్రలో 4 వేలకు పైగా పరుగులు, 350 వికెట్లు పడగొట్టిన నాలుగో ప్లేయర్‌గా జడేజా రికార్డులకెక్కాడు. ఈ జాబితాలో కపిల్ దేవ్(5,248 పరుగులు, 434 వికెట్లు) అగ్రస్థానంలో ఉన్నాడు. న్యూజిలాండ్ మాజీ ప్లేయర్ డానియల్ వెటోరి(4,531 పరుగులు, 362 వికెట్లు), ఇంగ్లండ్ మాజీ ఆల్‌రౌండర్ ఇయాన్ బోతమ్(5200 పరుగులు, 383 వికెట్లు) వరుసగా రెండు, మూడు స్థానాల్లో కొనసాగుతున్నారు. టెస్టుల్లో 4 వేలకుపైగా పరుగులు, 350కి పైగా వికెట్లు తీసిన భారత ప్లేయర్లలో ఇప్పటి వరకు కపిల్ దేవ్ మాత్రమే ఉండటం విశేషం. ఇప్పుడు అతడి సరసన జడేజా వచ్చి చేరాడు.

## హాకీ ప్రపంచ కప్: ఇంగ్లండ్ చేతిలో భారత్ ఓటమి

హాకీ వరల్డ్ కప్ 2026లో భారత జట్టుకు షాక్ తగిలింది. సోమవారం పూల్-డి మ్యాచ్‌లో ఇంగ్లండ్ చేతిలో 2-4తో ఓటమి పాలైంది. తొలి గోల్ ఇంగ్లండ్ సాధించినప్పటికీ.. భారత్ అద్భుతంగా పుంజుకుని ఆధిక్యంలోకి వెళ్లింది. అయితే రెండో అర్ధభాగంలో ఇంగ్లండ్ ఆటగాళ్లు విజృంభించడంతో మ్యాచ్ పూర్తిగా వారి చేతుల్లోకి వెళ్లిపోయింది. మ్యాచ్ రెండో క్వార్టర్‌లో భారత జట్టు దూకుడు పెంచింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, దిల్‌ప్రీత్ సింగ్ గోల్స్ సాధించడంతో భారత్ 2-1 ఆధిక్యంలోకి వెళ్లింది. దీంతో భారత అభిమానుల్లో గెలుపుపై ఆశలు పెరిగాయి.అయితే విరామం తర్వాత ఇంగ్లండ్ ఆటగాళ్లు అద్భుతమైన



పునరాగమనం చేశారు. స్టువర్ట్ రష్‌మీర్ గోల్‌తో స్కోరు సమం చేశారు. అనంతరం హెన్రీ క్రాఫ్ట్, నికోలస్ బాండురక్ చెరో గోల్ సాధించడంతో ఇంగ్లండ్ 4-2 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. చివరి వరకు భారత్ గోల్ కోసం తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో ఇంగ్లండ్ 4-2తో విజయాన్ని అందుకుంది.